మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 1.2.2026 | హైదరాబాద్ | HYDERABAD | EVENING EDITION

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక, జాతిపిత కేసీఆర్‌ని లక్ష్యంగా చేసుకొని రేవంత్ ప్రభుత్వం సాగిస్తున్న నీచ రాజకీయాలపై గ్రేటర్ భగ్గుమన్నది. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు అల్లుతూ, సిట్ విచారణ నెపంతో బీఆర్ఎస్ అధినేతకు నోటీసులు జారీ చేయడంపై గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఆదివారం ఉదయమే నేతలు, కేసీఆర్ అభిమానులు రోడ్లపైకి వచ్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఉప్పల్, మల్లాపూర్, కాప్రా, ఖైరతాబాద్, రామచంద్రాపురం, కూకట్‌పల్లి, మియాపూర్, ఆల్విన్‌కాలనీ, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల్లో నేతలను పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొలేక వ్యవస్థలను అడ్డంపెట్టుకుని వేధింపులకు గురిచేస్తున్న కాంగ్రెస్ తీరుపై గులాబీ దళం ఉగ్రరూపం దాల్చింది.

– సిటీబ్యూరో, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ):


కాంగ్రెస్.. ఖబడ్దార్



భగ్గుమన్న గ్రేటర్

కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్..

కక్ష సాధింపుపై ప్రజాగ్రహం

గ్రేటర్ వ్యాప్తంగా గులాబీ శ్రేణుల నిరసనలు

- సర్కారు తీరుపై ఆగ్రహజ్వాలలు
- చౌరస్తాల్లో దిష్టిబొమ్మల దహనం
- నేతల అక్రమ అరెస్టులు..
- నిర్బంధంలో ప్రజాస్వామ్యం

నిరంకుశత్వంపై జనగర్జన

ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్‌రెడ్డి సిట్ డ్రామాకు తెరలేపారని బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం ఉదయం నుంచే నగరంలోని ప్రధాన కూడళ్లలో ఉద్రిక్తత నెలకొంది. ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్‌తో పాటు ఓయూ క్యాంపస్‌లో విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్ జోలికొస్తే రేవంత్ గద్దె దిగక తప్పదంటూ.. గులాబీ శ్రేణులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయిని తగ్గించలేరన్నారు. తెలంగాణను అగ్రభాగాన నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని సిట్ పేరిట విచారణ చేయడం సరికాదన్నారు.

రేవంత్..కేసీఆర్ జోలికిరాకు..






ఆత్మగౌరవంపై దెబ్బ కొడితే ఊరుకోం



మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి

సిట్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా విచారణ డ్రామాలాడుతున్నారని బీఆర్ఎస్వీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్వీ నాయకులు బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌ను ముట్టడించారు. జై కేసీఆర్ అంటూ నినదించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారంటూ హెచ్చరించారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ తప్పకుండా మూల్యం చెల్లించుకుంటుందని చెప్పారు.. విచారణలకు, కేసులకు భయపడే వ్యక్తి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాదని..ఎన్నో ఆటంకాలను దాటుకొని తెలంగాణ సాధించిన అపర భగీరథుడు కేసీఆర్ అంటూ.. బీఆర్ఎస్వీ నాయకులు చెప్పారు.

నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. తెల్లవారుజాము నుంచే బీఆర్ఎస్ కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ , నేతల ఇండ్ల ముందు భారీగా బలగాలను మోహరించడంపై ఆగ్రహం వ్యక్తమవుతున్నది. తెలంగాణను సాధించిన నాయకుడిపైనే నిఘా పెడతారా అంటూ నేతలు నిలదీశారు. జనం గుండెల్లో కేసీఆర్ ఉన్నారని.. నోటీసులకు భయపడమని.. తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బకొడితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రాజకీయ కక్షతో చేస్తున్న ఈ విచారణలను చట్టపరంగా, ప్రజాక్షేత్రంలోనూ ఎదుర్కొంటామని బీఆర్ఎస్ శ్రేణులు ప్రతినబూనాయి. మున్సిపల్ ఎన్నికల వేళ భయంతోనే ప్రభుత్వం ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముందస్తు అరెస్టులు


నేరేడ్‌మెట్‌లో ఎమ్మెల్యే మర్రి నినాదాలు



ఉద్యమ నేతకు మద్దతుగా.. పోరుబాట..







నమస్తే తెలంగాణ
కరీంనగర్
5 కరీంనగర్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026 KARIMNAGAR 6 PM



జగిత్యాలలో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అణిచివేత ధోరణి సరైంది కాదు



బొగ్గు కుంభకోణాన్ని భయపెట్టడంతోపాటు జలదోపిడీపై బీఆర్ఎస్ పోరాటం చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలకు దిగుతున్నది. కేవలం ప్రతిపక్ష పార్టీగా ఉన్న బీఆర్ఎస్‌ను అణచివేసేందుకే సిట్ పేరిట డ్రామా ఆడుతున్నది. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీస్ జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధం. సీఎం రేవంత్‌రెడ్డి అరాచక అణిచివేత ధోరణి సరైంది కాదు. కేసీఆర్‌పై కక్షకట్టి నోటీసులు ఇవ్వడం దుర్మార్గం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే పనికిరాని విషయం. ఇది పూర్తిగా అనైతిక చర్య. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్ర జరుగుతున్నది. ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి స్టంట్ రాజకీయాలకు పాల్పడుతున్నది. కేసీఆర్‌కు సిట్ నోటీసులపై మేధావులు, కళాకారులు తీవ్రంగా పరిగణించాలి. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నరు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.

- గోదావరిఖనిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్






సైదాపూర్ మండలం దుద్దెనపల్లిలో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో ధర్నా చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు, నాయకులు



ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన

కాంగ్రెస్ కుట్రలపై భగ్గుమన్న బీఆర్ఎస్

- కక్షసాధింపు చర్యలు దుర్మార్గం
- అక్రమాలను బహిర్గతం చేస్తున్నందుకే టార్గెట్
- పెద్దలపై వస్తున్న ఆరోపణలను పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు
- ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే సిట్ నోటీసులు
- మండిపడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిరసనలు

కరీంనగర్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, ప్రతీకార పాలన అని బీఆర్ఎస్ దళం ధ్వజమెత్తింది. కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలపై భగ్గుమన్నది. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం ఊరూరా నిరసనలు తెలిపింది. ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించింది. రేవంత్ దిష్టిబొమ్మలు దహనం చేసి, సర్కారుకు వ్యతిరేకంగా నినదించింది. ఈ సందర్భంగా ఆయాచోట్ల నాయకులు కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. రెండేళ్ల పాలనలో చేసిందేమీ లేదని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, పాలనంతా అవినీతి మయంగా మారిందని విమర్శించారు. ఈ సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను, అక్రమాలను బహిర్గతం చేస్తున్న బీఆర్ఎస్ అగ్రనేతలను కాంగ్రెస్ వేధింపులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పర్చుకున్న ఉద్యమ నేత కేసీఆర్‌పై రాజకీయంగా కక్ష సాధించాలనే దురుద్దేశంతో కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. నిరాధారమైన కేసులో ఏదో సాధించామని రాక్షసానందం పొందుతున్నారని దుయ్యబట్టారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసేలా ప్రభుత్వం విచారణ జరుపుతున్నదని, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి ఆధారాలు లేక పోయినా కేవలం కేసీఆర్‌ను వేధించాలనే లక్ష్యంతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చట్టాన్ని గౌరవించి తమ నేత సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పినా సమయం ఇవ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలా కక్షసాధింపు చర్యలకు పాల్పడడం మంచిది కాదని హితవు పలికారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అప్రతిష్టపాలు చేసే కుట్ర

మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగురవేస్తుంది. దీని నుంచి ప్రజలను తప్పుదారి పట్టించి అప్రతిష్టపాలు చేసేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నరు. అందులో భాగంగానే కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇప్పించిన్రు. కేసీఆర్‌ను బద్నాం చేసే అక్కసుతోనే రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నరు. ఇచ్చిన హామీలు చేయకుండా ప్రజలను మోసం చేసిన్రు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలు, అవినీతి బాగోతాలను బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తున్నది. అందుకే కక్షకట్టి డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నది. రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటేనే తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టే. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన రేవంత్‌రెడ్డికి ప్రజల చేతిలో శిక్ష తప్పదు.

- కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్



రేవంత్ శాడిజానికి పరాకాష్ట



రేవంత్‌రెడ్డి కక్షపూరిత వ్యవహారశైలికి, శాడిజానికి ఇది పరాకాష్ట. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేధించడం సరికాదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అన్ని వర్గాలనూ వంచించింది. పాలన చేతగాని రేవంత్‌రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదు. ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ రాజకీయ కక్షలకు పాల్పడుతున్నది. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను, విమర్శలను పక్కదారి పట్టించేందుకే సిట్ నోటీసులంటూ కొత్త డ్రామా మొదలు పెట్టిన్రు. ఎన్నికలు వచ్చాయని చిల్లర వేషాలు వేస్తూ వేధిస్తున్నరు. మా నాయకున్ని ఎదుర్కోలేకనే కేసుల పేరిట ఇబ్బంది పెడుతున్నరు. రేవంత్‌రెడ్డి ఎన్ని విచారణలు చేసినా భయపడేది లేదు. ప్రజలంతా గమనిస్తున్నరు. త్వరలోనే బుద్ధి చెబుతరు.

- మెట్‌పల్లిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కేసీఆర్‌పై ఈగవాలిన బొందపెడుతం



పాలన చేతగాక రేవంత్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నరు. సిట్ పేరిట వేధిస్తున్నరు. అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వేధింపులు సరికాదు. తెలంగాణ పౌరుషాల గడ్డ. ఇక్కడి ప్రజలకు పోరాటం కొత్తకాదు. మహానేతపై కేసీఆర్‌పై ఈగవాలిన ఊరుకునేది లేదు. రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ సర్కార్‌ను బొందపెడుతం. కేసీఆర్‌కు ఇబ్బందులు కలిగిస్తే తెలంగాణ అగ్నిగుండం అవుతుంది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటం. గులాబీ జెండాను ఎగురవేస్తం.

- జగిత్యాలలో ఎమ్మెల్సీ ఎల్ రమణ

ఉద్యమకారుల్ని అవమానించడమే



ఆంధ్రాబాబు తొత్తు, తెలంగాణ వ్యతిరేకి సీఎం రేవంత్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేయడం సరికాదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులివ్వడం దుర్మార్గమైన చర్య. ఆయనను విచారణకు పిలువడం అంటే తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని, తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ ఉద్యమకారుల్ని అవమానించినట్లే. పాలన చేతకాక, ప్రజల దృష్టిని మరల్చడానికే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావును విచారణ పేరిట వేధిస్తున్నరు. ఇప్పుడు అక్రమ విచారణను వ్యతిరేకిస్తూ కేవలం రేవంత్ దిష్టిబొమ్మలను మాత్రమే బీఆర్ఎస్ శ్రేణులు తగులబెట్టనయి. కానీ, రేవంత్ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు చేయక పోతే రేపు ప్రజలు కాంగ్రెస్‌ను తగులపెట్టే రోజులు వస్తయి. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి.

-మానకొండూర్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

సిట్ విచారణ సిగ్గుచేటు



తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఉద్యమ అధినేత కేసీఆర్. అలాంటి నేతకు సిట్ నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామమనే భయంతోనే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నది. ఎన్నికలప్పుడు అలవి కానీ హామీలిచ్చి కాంగ్రెస్ అన్ని వర్గాలనూ మోసం చేసింది. ఇప్పుడు వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సిట్ పేరిట డ్రామాలు ఆడుతున్నది. వైఫల్యాలను ఎత్తిచూపుతున్న బీఆర్ఎస్ అగ్రనేతలను టార్గెట్ చేసి వేధిస్తున్నది. ప్రజలు అన్నీ గమనిస్తున్నరు. సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నరు.

- పెద్దపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఓటమి భయంతోనే



రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో కాంగ్రెస్ విఫలమైంది. ఈ విషయంలో ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాన్ని గౌరవించాల్సిన అవసరం ఉన్నది. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగుతున్నది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసుగెత్తిపోయిన్రు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామని ఆ పార్టీ నాయకులు భయపడుతున్నరు. అందుకే బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసి, సిట్ నోటీసుల పేరిట కుట్రలు చేస్తున్నరు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసి మళ్లీ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వస్తున్నరు. ప్రజలు కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించి నిలదీయాలి.

- గోదావరిఖనిలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రాష్ట్రంలో తుపాకీ రాముడి పాలన



చావు నోట్లో తలబెట్టి మరీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిండు. సీఎంగా బాధ్యతలు చేపట్టి అన్ని రంగాల్లో తీర్చిదిద్దిండు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది. ఈ రెండున్నరేండ్లలో చేసిందేమీ లేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు లొట్టపీసు కేసులు పెడుతూ బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులు పెడుతున్నది. మొన్న కేటీఆర్, నిన్న హరీశ్ రావు, సంతోష్ కుమార్, ఇవాళ కేసీఆర్‌కు నోటీసులు పంపిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నది. రాష్ట్రంలో తుగ్లక్, తుపాకీ రాముడి పాలన నడుస్తుంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నరు. కేసీఆర్‌ను అవమానపరిచే విధంగా చూస్తే బీఆర్ఎస్ సైనికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతరు.

- కొలిమికుంటలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రాజకీయ కక్షతోనే..



తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తెలంగాణ బాపూజీగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తెలంగాణ సాధన కోసం ఆయన జీవితాన్నే అంకితం చేశారు. రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేండ్లలో అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తిపై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నది. రాజకీయ కక్షతో ఆధారం లేని కేసులో చట్టవిరుద్ధంగా సిట్ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తుండడం సరికాదు. ఇది హేయమైన చర్య. కేసీఆర్ మచ్చలేని నాయకుడు. ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారు.

- హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



సిరిసిల్లలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నోటీసులు ఇవ్వడం దుర్మార్గం



తెలంగాణను తెచ్చి, దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌ది. అలాంటి మహానుభావుడికి విచారణ పేరిట నోటీసులు ఇవ్వడం దుర్మార్గం. నోటీసులు, విచారణ రేవంత్ దాష్టీకానికి పరాకాష్ట. కేసీఆర్‌కు ఉన్న ఆదరణను, చరిష్మాను చూసి ఓర్వలేక రేవంత్ సర్కారు కుట్రలు చేస్తున్నది. రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ మున్సిపల్ ఎలక్షన్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నరు. ఎంతగా కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే ఆయన ప్రతిష్ట అంతకంతకు పెరుగుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, ఎమ్మెల్యే సంజయ్‌కు బుద్ధి చెప్తం.

- జగిత్యాలలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

రేవంత్‌కు శిక్ష తప్పదు



తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన నేత కేసీఆర్. సాధించిన రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన మహానేత. ఆయను వేధించడం ఏ మాత్రం సరికాదు. ఆరోగ్యం సహకరించలేదని చెప్పినా వినకుండా రేవంత్‌రెడ్డి అధికారమదంతో సిట్ విచారణకు పిలిపిస్తున్నరు. ప్రజలందరూ మీ జులుంను గమనిస్తున్నరు. పోయేకాలం వచ్చినందునే ఇటువంటి దుస్సాహసాలు చేస్తున్నరు. కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం ఉందన్న విషయం గుర్తుంచుకోవాలి. ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే అన్న నానుడి రేవంత్‌రెడ్డికి తప్పక వర్తిస్తుంది. ప్రజల చేతుల్లో రేవంత్‌రెడ్డికి తగిన శిక్ష తప్పదు.

- సిరిసిల్లలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

అవినీతిని కప్పిపుచ్చుకొనేందుకే..



రెండేళ్ల పాలనలో బయట పడుతున్న అవినీతిని కప్పిపుచ్చుకొనేందుకే కాంగ్రెస్ సిట్ నోటీసుల పేరిట వేధిస్తున్నది. తెలంగాణ జాతిపితకు నోటీసులు ఇవ్వడం సరికాదు. ప్రభుత్వంలో మంత్రులు ఎప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేయరు. పోలీసులు శాంతి భద్రతల కోసం ట్యాపింగ్ చేస్తరు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్‌ను భయపెట్టలేరు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు గులాబీదళం భయపడదు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి తెలంగాణ సమజాన్ని అవమానించారు. ప్రజలు రేవంత్‌కు తగినబుద్ధి చెబుతారు.

- కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

పెద్దాయన్ను వేధించి ఏం సాధిస్తరు?



ఎంతో మందిని ఎదురించి చావు అంచుల దాకావెళ్లి, తెలంగాణ సాధించిన వ్యక్తి కేసీఆర్. అలాంటి వ్యక్తిని సిట్ పేరిట వేధించడం విచారకరం. పెద్దాయన్ను ఈ వయస్సులో వేధించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం సాధిస్తదో అర్థమైతలేదు. ప్రజల మనసు గెలిచి రాజకీయం చేయాలే గానీ, ఇలా అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాదు. ఇలాంటి చర్యల వల్ల ప్రజల్లో బీఆర్ఎస్‌కు వ్యతిరేకత వస్తుందని అనుకున్నారు. కానీ, ప్రజలంతా కేసీఆర్‌వైపే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఇప్పుడు దుమ్మెత్తి పోస్తున్నారు. మీరెన్ని చేసినా బీఆర్ఎస్‌ను, తొలిముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఏం చేయలేరు.

- యాదగిరి వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ (తిమ్మాపూర్ మండలం)

తెలంగాణ సమాజాన్ని అవమానించడమే



తెలంగాణ కోసం కొట్లాడిన కేసీఆర్ కుటుంబాన్ని, తెలంగాణ ప్రజలందరినీ బీఆర్ఎస్‌ను విచ్ఛిన్నం చేయాలనే దురుద్దేశ్యంతోనే రేవంత్‌రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నరు. ఉద్యమ నేతకు సిట్ నోటీసులు ఇవ్వడమంటే తెలంగాణ ప్రజల్ని అవమానించడమే. రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు, కేటీఆర్, సంతోష్‌రావుకు నోటీసులు ఇవ్వడంలో ఆంతర్యమేంటి? అర్ధరాత్రి దొంగల మాదిరి నంది నగర్‌లో నోటీసులు అంటించడం ఎందుకు? విచారణకు వస్తామని కేసీఆర్ చెప్పినప్పటికీ తెలంగాణ ప్రజల్ని గందరగోళం చేయాలన్న ఆలోచనతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నరు. అబద్ధాలను నిజం చేయాలని పగటి కలలు కంటున్నరు. ప్రజలు ఎవరూ రేవంత్‌రెడ్డిని క్షమించరు. మీకు తగిన గుణపాఠం చెబుతరు.

- సిరిసిల్లలో జడ్పీ మాజీ వైస్ చైర్ పర్సన్ తుల ఉమ

బుద్ధి చెప్పడం ఖాయం



తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై కాంగ్రెస్ కక్షపూరిత వైఖరిని తెలంగాణ సమాజం క్షమించదు. ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వానికి పసలేని కేసులో అంతా ఉత్సాహం ఎందుకో అర్థం కావడం లేదు. రేవంత్ ఓ బ్లాక్ మెయిలర్. రెండేళ్లలో ఒక్క మంచిపనీ చేయలేదు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ₹3 లక్షల కోట్లు అప్పులు తెస్తే, రేవంత్‌రెడ్డి ₹2 లక్షల కోట్లు అప్పులు చేసిన్రు. ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ఇలాంటి చౌకబారు చర్యలకు దిగుతున్నరు. కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎప్పటికీ చరిత్రహీనులుగానే మిగిలిపోతరు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను తెలంగాణ సమాజం గమనిస్తున్నది. రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పడం ఖాయం.

- కోరుట్లలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

రేవంత్‌ది రాక్షసానందం



నాడు ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కుటుంబంపై పగబట్టి రాక్షసానందం పొందుతున్నరు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిపక్షనేతలను టార్గెట్‌గా చేసి, వేధింపులకు పాల్పడుతున్నరు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు సిట్ నోటీసుల నాటకం ఆడుతున్నరు. సీఎం రేవంత్ రెడ్డి కాదు కదా.. తల్లో జేజమ్మ వచ్చినా కేసీఆర్‌ను ఏం చేయలేరు. తెలంగాణ సాధకుడు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యవ్యవస్థకు గొడ్డలి పెట్టు. కాంగ్రెస్ అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతం. ఎవరి బెదిరింపులకు అదరకుండా ముందుకు సాగుతం. కాంగ్రెస్ కండువాలు పట్టుకొని తిరుగుతున్న రామగిరి పోలీసులు మా చేతులకు మట్టి అంటకుండా రామగిరి పోలీసులే రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసిన్రు. ఇది ఎప్పటికీ మర్చిపోలేం.

- రామగిరి మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



నమస్తే తెలంగాణ

వరంగల్

డైనమిక్ ఎడిషన్-III

వరంగల్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026



రాయపర్తి రాజీవ్‌చౌరస్తాలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రతిఘటన తప్పదు : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా

పరకాల, ఫిబ్రవరి 1: విచారణ పేరుతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం కక్ష్య సాధింపు చర్యేనని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని కోరుతూ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.వాసుదేవరెడ్డితో కలిసి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

చౌకబారు రాజకీయాలు మానుకో..

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎర్రబెల్లి హితవు
- రాష్ట్రాన్ని దేశంలో నంబర్-1గా నిలిపిన ఘనత కేసీఆర్‌దే..
- కేసీఆర్‌ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండమే..
- కాంగ్రెస్ సర్కార్‌కు దయాకర్‌రావు హెచ్చరిక
- రాయపర్తిలో గులాబీ శ్రేణులతో కలిసి రాస్తారోకో

రాయపర్తి, ఫిబ్రవరి 1: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హితవు పలికారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి ఎర్రబెల్లి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టిని మరల్చి ఓట్లు దండుకోవాలన్న తలంపుతోనే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డి సిట్ నోటీస్‌లు, విచారణ అంటూ పోలీసులతో ఇబ్బందులకు గురి చేయిస్తున్నాడని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజంలో ఉద్యమ రథసారథి కేసీఆర్‌కు ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు. తెలంగాణ బాపుగా గుర్తింపు పొందిన కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముట్టుకునే ప్రయత్నం చేస్తే యావత్ తెలంగాణ మరోమారు అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. అనంతరం వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాస్‌రావు విజ్ఞప్తితో ఎర్రబెల్లి బీఆర్ఎస్ నేతలతో కలిసి రాస్తారోకో విరమించారు.



ములుగులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు





బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి రెడ్యానాయక్, ఎన్నికల ఇన్‌చార్జి రాకేశ్‌రెడ్డి

బెదిరింపులకు భయపడం..

మాజీ మంత్రి రెడ్యానాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేశ్‌రెడ్డి

మరిపెడ, ఫిబ్రవరి 1: కాంగ్రెస్ బెదిరింపులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ భయపడదని మాజీ మంత్రి రెడ్యానాయక్, బీఆర్ఎస్ మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ విచారణకు నిరసనగా మరిపెడ పట్టణంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న రెడ్యా, రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా సిట్ నోటీసులు జారీ చేసిందని విమర్శించారు. ఎన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా బయపడేది లేదని స్పష్టం చేశారు.



భూపాలపల్లి రూరల్: ఎస్ఎం కొత్తపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నేతలు



కాటారం పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు



కాశీబుగ్గ : ఆరెపల్లిలో ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జనగామ రూరల్ : పెంబర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న శ్రేణులు



చిట్యాల : నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వరంగల్ చౌరస్తాలో నన్నపునేనిని అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసు వాహనాన్ని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



మహదేవపూర్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



బయ్యారం : వెంకట్రాంపురంలో సీఎం దిష్టి బొమ్మ దహనం చేస్తున్న శ్రేణులు



నర్మెట మండలం వెల్దండలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాజీపేటలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేయకుండా అడ్డుకుంటున్న పోలీసులు





నెక్కొండలో రోడ్డుపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దామెరలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు



మొగుళ్లపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న గులాబీ శ్రేణులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 1.2.2026 | నిజామాబాద్ | NIZAMABAD | EVENING EDITION



ఫోన్ ట్యాపింగ్ బాధ్యులు పోలీసులే!

మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / ఖలీల్‌వాడి: ఫోన్ ట్యాపింగ్ అంశంలో బాధ్యులు పోలీసులేనని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కుండ బద్ధలు కొట్టారు. ఈ వ్యవహారంలో సీఎం, మంత్రులకు సంబంధం ఉండదన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసేది పోలీసులేనని చెప్పారు. వారికి అనుమతులు ఇచ్చేది ఇంటెలిజెన్స్ ఐజీ, డీజీపీ, హోంశాఖ సెక్రటరీ మాత్రమేనని తెలిపారు. రాష్ట్రంలో జరిగే విషయాలపై సీఎంకు సమాచారం మాత్రమే ఇస్తారని సమాచారం ఎలా వచ్చిందనే దానిపై సంబంధం ఉండదన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే అందుకు నాటి ఐజీ ఇంటెలిజెన్స్, డీజీపీ, హోం సెక్రటరీ బాధ్యులవుతారని, సిట్‌కు నేతృత్వం వహిస్తున్న పోలీసులకు దమ్మూ ధైర్యం ఉంటే వారిని విచారణకు పిలవాలని సవాల్ చేశారు. సంబంధం లేని వ్యక్తులను వేధిస్తూ, అనుమానిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసుల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. నల్ల జెండాలు, బ్యాడ్జీలు ధరించి సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో వేముల మాట్లాడారు. సిట్ విచారణకు సహకరిస్తానని కేసీఆర్ చెప్పినప్పటికీ చిల్లర బుద్ధితో రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే అవమానించాలని నందినగర్‌లోని ఆయన ఇంటి గోడకు నోటీసులు అంటించారన్నారు. కేసీఆర్ ఎక్కడ ఉంటారో పోలీసులకు తెలియదా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి, ఆయన బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణి బొగ్గు కుంభకోణం మసి అంటుకున్నదని ఆరోపించారు. సీఎం, మంత్రులు దండుపాళ్యం బ్యాచ్ మాదిరిగా ఈ రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు అర్థమైంతున్నదని చెప్పారు. పోలీసులు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ లీడర్లను వేధిస్తున్నారని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి ఫెయిల్యూర్ సీఎం...

రేవంత్ రెడ్డి ఒక ఫెయిల్యూర్, సున్నా ముఖ్యమంత్రి అని వేముల విమర్శించారు.ఎన్నికలప్పుడు ప్రజలకు అనేక మాటలు చెప్పి, నమ్మించి ఓట్లు దండుకుని ఏ ఒక్క పని చేయకుండా మోసం చేస్తున్నాడని మండిపడ్డారు.ప్రపంచంలోనే అత్యధికంగా తిట్లు తింటున్న సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయని రేవంత్ రెడ్డి పేరు చెబితే తెలంగాణలో ఉమ్మేస్తున్నారని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌ను బొందపెడతాం

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి, ఫిబ్రవరి 1: బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను విచారణ పేరిట వేధింపులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వందమీటర్ల లోతులో బొంద పెడతామని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండేండ్ల నుంచి కేసీఆర్‌ను రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ సాధించిన యోధుడు కేసీఆర్‌ను సిట్ పేరుతో విచారణకు పిలువడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిది దుష్టపాలన అని విమర్శించారు. కాంగ్రెరస్ ప్రభుత్వ అవినీతిని బయటపెడుతున్నారని బీఆర్ఎస్ నాయకులను వేధింపులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్‌నాయకులు భయపడబోరన్నారు. ప్రజా కోర్టులో రేవంత్‌రెడ్డిని శిక్షించడం ఖాయమని పేర్కొన్నారు. ఇది అంతకాదని, ఆరంభం మాత్రమే అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్,పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి,నాయకులు గరిగంటి లక్ష్మీనారాయణ, భానుప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కామారెడ్డిలో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గంప గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు




నిజామాబాద్‌లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న వేముల, బిగాల

అక్రమ కేసులకు భయపడేది లేదు

బిగాల గణేశ్ గుప్తా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే

కేసీఆర్‌ను సిట్ విచారణ కోసం పిలిచిన విధానం సరైంది కాదని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. చట్టాన్ని గౌరవిస్తానని చెప్పినప్పటికీ నందినగర్‌లో గోడలకు నోటీసులు అంటించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇదీ సంధి కాలమని రేవంత్ రెడ్డికి సీఎం సీటు శాశ్వతం కాదన్నారు.

సీఎం, ఆయన బావమరిది, కుటుంబ సభ్యులు చేస్తున్న స్కామ్‌లపై కృష్ణార్జులైన కేటీఆర్, హరీశ్ రావు ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారని ధ్వజమెత్తారు. మొన్న దావోస్‌కు అక్కడి నుంచి అమెరికాకు వెళ్లి అక్కడి నుంచి తెలంగాణలో సినిమా నడిపిస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే రెండు రోజుల గ్యాప్‌తో కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్ రావును విచారణకు పిలిచి ఇప్పుడు కేసీఆర్‌ను విచారిస్తున్నారని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ గతంలో చంద్రబాబు కింద పని చేసినప్పుడు జరగలేదా? అంటూ రేవంత్ రెడ్డిని బిగాల ప్రశ్నించారు. కేంద్రంలో మన్మోహన్ సింగ్, రాష్ట్రంలో వైఎస్సార్ అధికారంలో ఉన్నప్పుడు ట్యాపింగ్ చేయలేదా? ప్రమాణం చేస్తారా? అని సవాల్ విసిరారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వంలో తమ ఫోన్లు ట్యాపింగ్‌కు గురి కావడం లేదా? ట్యాపింగ్ జరుగుతలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ర్యాలీ తీస్తే దిష్టిబొమ్మను పోలీసులు ఎత్తుకు పోవడంపై బిగాల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దిష్టిబొమ్మ దహనం చేయడం ఇదే తొలిసారా? అని అడిగారు. గతంలో కాల బెట్టలేదా అని ప్రశ్నించారు. నల్ల బ్యాడ్జీలు కాల్చి నిరసన చెప్పాలనుకుంటే వాటిని కూడా ఎత్తుకు పోయారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను డైవర్ట్ చేసే ప్రక్రియలో భాగంగానే రేవంత్ రెడ్డి ఇదంతా చేస్తున్నాడని ఆరోపించారు. కుతంత్రాలు ఎన్ని చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. సిర్ప రాజు, ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్, సుజిత్ సింగ్ ఠాకూర్, సుమనా రెడ్డి, విశాలిని రెడ్డి, దాదాన్నగారి మధుసూదన్ రావు, మంజుల యాదవ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి పతనం ప్రారంభం

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి1: గాంధేయ మార్గంలో పోరాడి తెలంగాణ సాధించిన మహోన్నత ఉద్యమ నేత, తెలంగాణ తొలిసీఎం కేసీఆర్‌ను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హమీలు అమలు చేయలేక అభాసుపాలవుతున్న సీఎం రేవంత్‌రెడ్డి సిట్ ద్వారా నోటీసులు ఇప్పించారని, కానీ ఆ నోటీసులకు బీఆర్ఎస్ పార్టీ జంకదని పేర్కొన్నారు. ఇది అంతం కాదిది ఆరంభమని, రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమైనదని వ్యాఖ్యానించారు.

పట్టణంలోని కెనాల్ బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏం నేరం చేశారని కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించినందుకా, కాళేశ్వరం కట్టినందుకా, రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్‌తో రైతులను రాజులుగా చేసినందుకా, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు ఇచ్చినందుకా అని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు చేయడం, రూ. 200 పింఛన్ రూ. 3వేలకు పెంచడం, వేలకు పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం, సచివాలయాన్ని అద్భుతంగా కట్టడం కాంగ్రెస్ పార్టీ దృష్టిలో కేసీఆర్ చేసిన నేరాలా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఫోన్ ట్యాంపింగ్ అంశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సిట్ పేరుతో కొత్త నాటకం తెరలేపిందని మండిపడ్డారు. ఫోర్త్ సిటీతో పేరుతో పాలకులు రూ.కోట్లు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ఆర్మూర్‌లో బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 36 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, అందరి లెక్కలు తేలుస్తామన్నారు. అంతకుముందు ధర్నా చేస్తున్న సమయంలో జరిగిన తోపులాటలో జీవన్‌రెడ్డి స్పృహ తప్పి పడిపోవడంతో కొంత సేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



ఆర్మూర్‌లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి

కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్



ఆచన్‌పల్లి వద్ద నిర్వహించిన రాస్తారోకోలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

బోధన్, ఫిబ్రవరి 1: బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు దుష్ట చర్యలు మానుకోవాలని, ఆయనను ముట్టుకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ హెచ్చరించారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బోధన్- నిజామాబాద్ రహదారిపై ఆచన్‌పల్లి వద్ద చేపట్టిన రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ శ్రేణుల నుంచి దిష్టిబొమ్మను లాక్కున్నారు. షకీల్‌తోపాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకునిస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా కేసీఆర్‌పై సిట్ విచారణ పేర నోటీసులు పంపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బంగారు తెలంగాణ సాధించాలనే కాంక్షతో ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచాయని, కేసీఆర్ పథకాలు అందని కుటుంబాలు లేవని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను గుర్తించి, వారి దృష్టిని మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల రాజకీయ చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేయాలని హితవు పలికారు. కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు, రాజకీయాలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడమంటే తెలంగాణను అవమానించడమే



ఎల్లారెడ్డిలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే జాజాల

ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి/ఎల్లారెడ్డి రూరల్, జనవరి 31 : కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడమంటే తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించడమేనని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జాజాల మాట్లాడుతూ.. కేసీఆర్‌కు కేసులు, నోటీసులు కొత్తేం కాదని, ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు, నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా, తప్పు చేయని కేసీఆర్ భయపడేది లేదన్నారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక, రాక్షస పాలన అంతమొందించేవరకు ప్రజలందరి తరపున పోరాడుతూనే ఉంటామన్నారు. పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ సూర్య, చంద్రులున్నంత వరకు తెలంగాణ ప్రజల గుండెల్లోనే ఉంటారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట ఆనవసర ఆరోపణలు చేస్తూ కేసీఆర్‌ను సిట్ విచారించడం సిగ్గు చేటన్నారు. పాలన చేత కాని దద్దమ్మలు ఆడుతున్న నాటకాన్ని తెలంగాణ సమాజం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని తెలిపారు. కెసీఆర్‌ను విచారణకు పిలుస్తున్నారని తెలిసిన వెంటనే తెలంగాణలోని పల్లెలు భగ్గుమంటున్నాయని, ఆ మంటల్లో కాంగ్రెస్ పార్టీ కాలిపోవడం ఖాయమన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటారు..

రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

బాన్సువాడ, ఫిబ్రవరి 1: తన పోరాటం ద్వారా కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ తెస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మండిపడ్డారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను నిరసిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి, మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ గిర్దావరి గంగారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన పులిని చూసి నక్క వాతలు పెట్టకున్నట్లు ఉన్నదన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలు పణంగా పెట్టి, ఉద్యమించిన నాయకుడు కేసీఆర్ అని, పదవులను కూడా త్యాగం చేశారని తెలిపారు. అదే ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన తుపాకీరాముడు అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఒక సూక్ష్మజీవి లాంటి వాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకులు చేసే ఆక్రమాలు, కుంభకోణాలు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌కుమార్ బయటపెడితే ఎక్కడ ప్రజలకు తెలుస్తుందోనని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు.ఇచ్చిన హామీలను అడిగితే రేవంత్ ప్రభుత్వం పోలీసులతో కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేసే కార్యక్రమాలు చేపడుతున్నదని ఆరోపించారు.



అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బాజిరెడ్డి , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నమస్తే తెలంగాణ
ఖమ్మం
డైనమిక్ ఎడిషన్- 3
ఖమ్మం, ఆదివారం 1 ఫిబ్రవరి 2026



దమ్మపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



కేసీఆర్ గౌరవానికి భంగం..

బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం

ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట రేవంత్ కక్షసాధింపు చర్యలపై ఆగ్రహ జ్వాలలు

ఎర్రవల్లిలో విచారించాలన్న విజ్ఞప్తిని లెక్కచేయని వైనంపై ఆందోళనలు

కక్షపూరితంగా హైదరాబాద్‌లోని ఇంటి గోడకు నోటీసు అంటించడంపై అసహనం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు.. నల్ల జెండాలతో నిరసన..

స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవానికి భంగం కలిగేలా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, సిట్ అధికారుల బృందం వ్యవహరించడంపై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట ఉద్యమ సారథి కేసీఆర్‌ను అవమానించేలా రేవంత్ సర్కారు చేస్తున్న వ్యవహారంపై గులాబీ శ్రేణుల్లో ఆగ్రహ జ్వాలలు పెల్లుబికాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో గ్రామగ్రామాన ఆదివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్లజెండాలు, బైక్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, దిష్టిబొమ్మల దహనాలతో హోరెత్తించారు. 65 ఏళ్లు పైబడిన తనను తాను నివాసం ఉండే ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ అధికారుల బృందం లెక్కచేయకపోవడం, హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలోనే విచారిస్తామంటూ అక్కడి ఇంటి గోడకు నోటీసు అంటించడం వంటి అంశాలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా పరిగణించారు. ఈ అంశాల్లో కాంగ్రెస్ పాలకులు, సిట్ అధికారుల తీరుపై మండిపడ్డారు. బీఆర్ఎస్ ఆందోళనల నేపథ్యంలో పలు మండలాల్లో ఆ పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఖమ్మంలో సీఎం దిష్టిబొమ్మ దహనం సందర్భంగా పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య స్వల్ప తోపులాట, ఉద్రిక్తత చోటుచేసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిరసనలకు అనుమతి లేదంటూ వారించినప్పటికీ కొత్తగూడెంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి.

-నమస్తే నెట్‌వర్క్, ఫిబ్రవరి 1

రఘునాథపాలెంలో దహనం చేసేందుకు సీఎం దిష్టిబొమ్మను తీసుకెళ్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు






ఖమ్మం రూరల్లో ప్రదర్శనలో పాల్గొన్న తాతా మధు, కందాల ఉపేందర్‌రెడ్డి



ఖమ్మం నగరంలో బైక్ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



రఘునాథపాలెంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



అశ్వాపురంలో సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న గులాబీ శ్రేణులు



సారపాకలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



కొత్తగూడెంలో ధర్నాలో పాల్గొన్న వద్దిరాజు, వనమా, సీతాలక్ష్మి



దహనం చేయనీయకుండా దిష్టిబొమ్మను లాక్కుంటున్న పోలీసులు



చింతకానిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు




ములకలపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



ఇల్లెందులో పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు



బూర్గంపహాడ్‌లో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జూలూరుపాడులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



టేకులపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు



కేసీఆర్ కోసం ఖమ్మం రూరల్లో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



చండ్రుగొండలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



ముదిగొండలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అన్నపురెడ్డిపల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు



కాంగ్రెస్ ప్రభుత్వ కక్షపూరిత వైఖరిపై చర్లలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు



రఘునాథపాలెం మండలంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు





ఆదిలాబాద్‌లో ధర్నా చేస్తున్న వారిని చెదరగొట్టడంతో పోలీసు వాహనాన్ని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడలో నల్లజెండాలతో నిరసన



నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు



చెన్నూర్‌లో..

ఆదిలాబాద్ అగ్నిగుండం

కేసీఆర్ సిట్ విచారణపై రగిలిన బీఆర్ఎస్ శ్రేణులు

- గ్రామాలు, మండలాలు, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- ర్యాలీలు, రాస్తారోకోలతో హోరెత్తించిన గులాబీ నాయకులు, కార్యకర్తలు
- ప్రభుత్వ, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించేందుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అగ్నిగుండమై రగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు, సర్కారు దిష్టిబొమ్మల దహనాలతో హోరెత్తించారు. చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా, రాజకీయ దురుద్దేశంతో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పేరిట అక్రమ పద్ధతుల్లో నోటీసులివ్వడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పరిపాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. బొగ్గు కుంభకోణం బయటికి రావడంతో సర్కార్‌లో ఒక్కసారిగా భారీ కుదుపు వచ్చిందని, మంత్రుల మధ్య వాటాల పంచాయితీ బయటపడిందని.. దానిని కప్పి పుచ్చుకునేందుకే సిట్ విచారణ పేరిట డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారంటూ ధ్వజమెత్తారు. లొట్టపీసు కేసులో బీఆర్ఎస్ నాయకులకు భయభ్రాంతులకు గురి చేయాలని చూసినా సర్కార్ పప్పులు ఉడకవన్నారు. కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ జోలికి వచ్చినట్లే అంటూ మండిపడ్డారు. కేసీఆర్‌ను అవమాన పరిస్తే.. యావత్ తెలంగాణను కించపరడమేనని.. కేసీఆర్‌ను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల పేరుతో ఆంక్షలు విధించాలని చూసినా బీఆర్ఎస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో శాంతియుత పద్ధతుల్లో నిరసనలు తెలపడంతో పాటు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు.

- మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/కుమ్రం భీం ఆసిఫాబాద్/నిర్మల్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ)



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సుంకిడి అంతర్రాష్ట్ర రహదారిపై..



కాసిపేట : దేవాపూర్‌లో ..



చింతలమానేపల్లిలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తూ..



నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బెల్‌తరోడా జాతీయ రహదారిపై..



నిర్మల్ జిల్లా బాసర మండలంలోని బిద్రెల్లిలో..



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ..



మంచిర్యాలలో నిర్వహించిన బైక్‌ర్యాలీలో పాల్గొన్న బాల్క సుమన్, దివాకర్ రావు



కోటపల్లి మండలం పారుపల్లి గ్రామం సమీపంలోని జాతీయ రహదారి నం. 63 పై..



ఆసిఫాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నల్ల జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





ఆదిలాబాద్‌లో ధర్నా చేస్తున్న వారిని చెదరగొట్టడంతో పోలీసు వాహనాన్ని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడలో నల్లజెండాలతో నిరసన



నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు



చెన్నూర్‌లో..

ఆదిలాబాద్ అగ్నిగుండం

కేసీఆర్ సిట్ విచారణపై రగిలిన బీఆర్ఎస్ శ్రేణులు

- గ్రామాలు, మండలాలు, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- ర్యాలీలు, రాస్తారోకోలతో హోరెత్తించిన గులాబీ నాయకులు, కార్యకర్తలు
- ప్రభుత్వ, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించేందుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అగ్నిగుండమై రగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు, సర్కారు దిష్టిబొమ్మల దహనాలతో హోరెత్తించారు. చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా, రాజకీయ దురుద్దేశంతో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పేరిట అక్రమ పద్ధతుల్లో నోటీసులివ్వడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పరిపాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. బొగ్గు కుంభకోణం బయటికి రావడంతో సర్కార్‌లో ఒక్కసారిగా భారీ కుదుపు వచ్చిందని, మంత్రుల మధ్య వాటాల పంచాయితీ బయటపడిందని.. దానిని కప్పి పుచ్చుకునేందుకే సిట్ విచారణ పేరిట డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారంటూ ధ్వజమెత్తారు. లొట్టపీసు కేసులో బీఆర్ఎస్ నాయకులకు భయబ్రాంతులకు గురి చేయాలని చూసినా సర్కార్ పప్పులు ఉడకవన్నారు. కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ జోలికి వచ్చినట్లే అంటూ మండిపడ్డారు. కేసీఆర్‌ను అవమాన పరిస్తే.. యావత్ తెలంగాణను కించపరడమేనని.. కేసీఆర్‌ను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల పేరుతో ఆంక్షలు విధించాలని చూసినా బీఆర్ఎస్ శ్రేణులు వెనక్కి తగ్గలేదు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో శాంతియుత పద్ధతుల్లో నిరసనలు తెలపడంతో పాటు రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు.

- మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/కుమ్రం భీం ఆసిఫాబాద్/నిర్మల్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ)



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సుంకిడి అంతర్రాష్ట్ర రహదారిపై..



కాసిపేట : దేవాపూర్‌లో ..



చింతలమానేపల్లిలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తూ..



నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బెల్‌తరోడా జాతీయ రహదారిపై..



నిర్మల్ జిల్లా బాసర మండలంలోని బిద్రెల్లిలో..



మంచిర్యాలలో నిర్వహించిన బైక్‌ర్యాలీలో పాల్గొన్న బాల్క సుమన్, దివాకర్ రావు



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ..



కోటపల్లి మండలం పారుపల్లి గ్రామం సమీపంలోని జాతీయ రహదారి నం. 63 పై..



ఆసిఫాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నల్ల జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే.. తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చినట్లే..



పాల మూరులో..



పాలమూరులో శ్రీనివాస్‌గౌడ్



టైరోడ్డు వద్ద ధర్నాలో మాట్లాడుతున్న చిట్టెం



జడ్చర్లలో రేవంత్ దిష్టిబొమ్మతో నేతలు



గద్వాల జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న హనుమంతు నాయుడు, ఆంజనేయగౌడ్, కేశవ్



సర్కారుపై కదంతొక్కి..

- ఉమ్మడి జిల్లాలో గులాబీ సేన గర్జన
- రేవంత్‌పై పెల్లుబికిన జనాగ్రహం
- ధర్నాలతో దద్దరిల్లిన పల్లె, పట్నం
- జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీలు
- ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనాలు
- ప్రగతి ప్రదాత కేసీఆర్‌కు సంఘీభావం



నాగర్‌కర్నూల్‌లో మర్రి..



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పోలీసుల లాఠీచార్జ్‌లో గాయపడిన కార్యకర్తలతో కలసి పెంట్లవెల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం



జడ్చర్లలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



హన్వాడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వంపై జనాగ్రహం పెల్లుబికింది. ఉద్యమ నేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ, విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల్లో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ఆదివారం నల్ల జెండాలు, నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీలు చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తాయి. సర్కారు కక్ష పూరిత వ్యవహారంపై భగ్గుమన్నది. గులాబీ దళపతికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, బీఆర్ఎస్ వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కొనసాగింది. కొత్తకోటలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే పాన్‌గల్, ఆత్మకూరు, అమరచింత, పెద్దమందడి, ఏదుల, చిన్నంబావి, పెద్దమందడి మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. జడ్చర్లలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొని బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే భూత్పూర్, మూసాపేట, హన్వాడ, నవాబ్‌పేట, మిడ్జిల్, కౌకుంట్ల, గండీడ్, మహ్మదాబాద్‌తోపాటు పలు చోట్ల నిరసనలు కొసాగాయి. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శాట్ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్, బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జిలు ధరించి మోటర్ సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. ఎర్రవల్లి మండలంలో జరిగిన నిరసనలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. అయిజ పట్టణంలో నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకట్రాములు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నేత కుర్వ పల్లయ్యను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అలంపూర్‌లో ఎమ్మెల్యే విజయుడు నిరసనలో పాల్గొని మాట్లాడారు. నారాయణపేట జిల్లాలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు, జనగామా మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను దహనం చేశారు. మద్దూరులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్ల జెండాలతో బైక్ ర్యాలీ చేపట్టారు. మక్తల్ టై రోడ్డు వద్ద హైవేపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కొనసాగింది. నాగర్‌కర్నూల్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ తీసి సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కొనసాగింది. అచ్చంపేటలో, పెంట్లవెల్లి, బిజినేపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, వంగూరు, చారకొండ, లింగాల, కోడేరులో ధర్నాలు కొసాగాయి.

న్యూస్ నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1



మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన నిరసనలో రేవంత్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త



జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పోలీసులతో వాగ్వాదం చేస్తున్న బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నేతలు వెంకట్రాములు, పల్లయ్య



కల్వకుర్తిలో బీఆర్ఎస్ నేతలతో కలిసి బైక్ ర్యాలీలతో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న మర్రి

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 1.2.2026 | హైదరాబాద్ HYDERABAD | AFTERNOON EDITION

- బీఆర్‌ఎస్ నేతల ముందస్తు అరెస్ట్‌లు, గృహనిర్బంధం
- సిట్ విచారణ నేపథ్యంలో అడుగడుగునా పోలీసులే..
- గులాబీ జెండా, చొక్కాలు కనిపిస్తే అదుపులోకి...
- వందల మంది పోలీసులతో మోహరింపు
- గల్లీగల్లీనా ఖాకీ హంగామా..

అడుగడుగునా పోలీస్



తెలంగాణ భవన్‌ను చుట్టుముట్టిన పోలీసులు

గులాబీ దళం.. అష్టదిగ్బంధం

పోలీస్ పహారాలో నందినగర్, తెలంగాణ భవన్

నగరం పోలీసు వలయమైంది. నందినగర్ ఖాకీల నిర్బంధంలోకి వెళ్లింది. తెలంగాణ భవన్ చుట్టూ పోలీసుల పహారాకాశారు. ఆదివారం బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్రతొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో అడుగడుగునా పోలీసులు, ఎటు చూసినా హడావిడితో సామాన్యులకు తీవ్ర ఇబ్బందులయ్యాయి. చిన్నచిన్న గల్లీల్లో సైతం పోలీసులే కనిపించారు. కేసీఆర్‌ను నందినగర్ నివాసంలో సిట్ బృందం విచారిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతం మొత్తం పోలీసులు కంట్రోల్‌లోకి తీసుకున్నారు. వాహనాలకు గులాబీ జెండా కనిపించినా, గులాబీ చొక్కా వేసుకున్నా పోలీసులు వారిని ఆపి ప్రశ్నించడం, అదుపులోకి తీసుకోవడం కనిపించింది. కేసీఆర్ విచారణ నేపథ్యంలో ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు శాంతియుతంగా చేయాలని నిర్ణయించుకుంటే పోలీసులు ముందస్తుగానే వాటిని భగ్నం చేసే ప్రయత్నం చేశారు. నగరమంతా బీఆర్‌ఎస్ నేతల ముందస్తు అరెస్ట్‌లు, ధర్నాలు చేయకుండా అడ్డుకోవడాలు, గృహనిర్బంధాలతో పోలీసుల హంగామా కనిపించింది. సుమారు మూడువందల మంది పోలీసులను నందినగర్, తెలంగాణ భవన్ చుట్టుపక్కల మోహరించినట్లు తెలుస్తోంది. - సిటీబ్యూరో/బంజారాహిల్స్,ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ):





నందినగర్ వద్ద
హై అలర్ట్..

కేసీఆర్ నివాసం నందినగర్ వద్ద పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామంటూ పెద్ద ఎత్తున బలగాలను మోహరించారు. ఉదయం నుంచే ఆ ప్రాంతాన్ని తమ కంట్రోల్‌లోకి తీసుకున్న పోలీసులు బీఆర్‌ఎస్ కార్యకర్తలు అటు వైపు రాకుండా ముందస్తుగా అరెస్ట్‌లకు దిగారు. ఒకవైపు కేసీఆర్ నివాసం వద్ద పోలీసులను ఉంచడంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ తమ ఆధీనంలోకి తీసుకున్నారు. జహీరానగర్ నుంచి నందినగర్‌వైపు వెళ్లేదారి, క్యాన్సర్ హాస్పిటల్ నుంచి కేసీఆర్ గృహానికి వెళ్లే రహదారి, రోడ్‌నెంబర్ 14 నుంచి నందినగర్, రోడ్‌నెంబర్ 3 నుంచి నందినగర్‌కు వెళ్లే రహదారుల్లో పోలీసు బలగాలు భారీగా మోహరించడంతో పాటు రోడ్డుపై వెళ్తున్న వారిలో గులాబీ రంగు ఆనవాళ్లు కనిపిస్తే చాలు వారిని ఆపి ప్రశ్నించడం కనిపించింది. మరోవైపు తెలంగాణ భవన్ చుట్టుపక్కల పోలీసు బలగాలు చేరుకున్నాయి. నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భవన్‌కు వచ్చి నిరసనలు తెలుపుతారని, అటునుంచి నందినగర్ వైపు వస్తారన్న సమాచారం ఉన్నదని ఈ నేపథ్యంలో ముందస్తు బందోబస్తు పెట్టినట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు.







అరెస్టులు.. గృహనిర్బంధాలు..

కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు శాంతియుత నిరసనకు పూనుకున్నారు. ఈ నేపథ్యంలో నగర వ్యాప్తంగా పోలీసులు గులాబీ శ్రేణులను ముందస్తు అరెస్టులతో పాటు గృహనిర్బంధం చేశారు. జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి మాగంటి సునీతా గోపీనాథ్ యూసుఫ్‌గూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక బీఆర్‌ఎస్ శ్రేణులతో సమావేశమయ్యారు. వారు ఎలాంటి నిరసనలు తెలుపకుండా పోలీసులు అక్కడ పెద్ద ఎత్తున మోహరించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డిని రహమత్‌నగర్‌లోని శ్రీరాంనగర్‌లో, కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్, ముఖ్యనేతలు మన్నెగోవర్ధన్‌రెడ్డి, వెల్దండ వెంకటేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రహమత్‌నగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, ఎర్రగడ్డ డివిజన్లకు చెందిన ముఖ్యనేతలను పోలీసులు గృహనిర్బంధించారు.











మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 1.2.2026 | హైదరాబాద్ | HYDERABAD | EVENING EDITION

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక, జాతిపిత కేసీఆర్‌ని లక్ష్యంగా చేసుకొని రేవంత్ ప్రభుత్వం సాగిస్తున్న నీచ రాజకీయాలపై గ్రేటర్ భగ్గుమన్నది. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు అల్లుతూ, సిట్ విచారణ నెపంతో బీఆర్ఎస్ అధినేతకు నోటీసులు జారీ చేయడంపై గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఆదివారం ఉదయమే నేతలు, కేసీఆర్ అభిమానులు రోడ్లపైకి వచ్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఉప్పల్, మల్లాపూర్, కాప్రా, ఖైరతాబాద్, రామచంద్రాపురం, కూకట్‌పల్లి, మియాపూర్, ఆల్విన్‌కాలనీ, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల్లో నేతలను పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొలేక వ్యవస్థలను అడ్డంపెట్టుకుని వేధింపులకు గురిచేస్తున్న కాంగ్రెస్ తీరుపై గులాబీ దళం ఉగ్రరూపం దాల్చింది.

– సిటీబ్యూరో, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ):

కాంగ్రెస్.. ఖబడ్దార్





భగ్గుమన్న గ్రేటర్

కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్..

కక్ష సాధింపుపై ప్రజాగ్రహం

గ్రేటర్ వ్యాప్తంగా గులాబీ శ్రేణుల నిరసనలు

- సర్కారు తీరుపై ఆగ్రహజ్వాలలు
- చౌరస్తాల్లో దిష్టిబొమ్మల దహనం
- నేతల అక్రమ అరెస్టులు..
- నిర్బంధంలో ప్రజాస్వామ్యం

నిరంకుశత్వంపై జనగర్జన

ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్‌రెడ్డి సిట్ డ్రామాకు తెరలేపారని బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం ఉదయం నుంచే నగరంలోని ప్రధాన కూడళ్లలో ఉద్రిక్తత నెలకొంది. ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్‌తో పాటు ఓయూ క్యాంపస్‌లో విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్ జోలికొస్తే రేవంత్ గద్దె దిగక తప్పదంటూ.. గులాబీ శ్రేణులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయిని తగ్గించలేరన్నారు. తెలంగాణను అగ్రభాగాన నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని సిట్ పేరిట విచారణ చేయడం సరికాదన్నారు.

రేవంత్..కేసీఆర్ జోలికిరాకు..





ఆత్మగౌరవంపై దెబ్బ కొడితే ఊరుకోం





మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడి

సిట్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా విచారణ డ్రామాలాడుతున్నారని బీఆర్ఎస్వీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్వీ నాయకులు బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌ను ముట్టడించారు. జై కేసీఆర్ అంటూ నినదించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారంటూ హెచ్చరించారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ తప్పకుండా మూల్యం చెల్లించుకుంటుందని చెప్పారు.. విచారణలకు, కేసులకు భయపడే వ్యక్తి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాదని..ఎన్నో ఆటంకాలను దాటుకొని తెలంగాణ సాధించిన అపర భగీరథుడు కేసీఆర్ అంటూ.. బీఆర్ఎస్వీ నాయకులు చెప్పారు.

ముందస్తు అరెస్టులు

నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. తెల్లవారుజాము నుంచే బీఆర్ఎస్ కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ , నేతల ఇండ్ల ముందు భారీగా బలగాలను మోహరించడంపై ఆగ్రహం వ్యక్తమవుతున్నది. తెలంగాణను సాధించిన నాయకుడిపైనే నిఘా పెడతారా అంటూ నేతలు నిలదీశారు. జనం గుండెల్లో కేసీఆర్ ఉన్నారని.. నోటీసులకు భయపడమని.. తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బకొడితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. రాజకీయ కక్షతో చేస్తున్న ఈ విచారణలను చట్టపరంగా, ప్రజాక్షేత్రంలోనూ ఎదుర్కొంటామని బీఆర్ఎస్ శ్రేణులు ప్రతినబూనాయి. మున్సిపల్ ఎన్నికల వేళ భయంతోనే ప్రభుత్వం ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేరేడ్‌మెట్‌లో ఎమ్మెల్యే మర్రి నినాదాలు





ఉద్యమ నేతకు మద్దతుగా.. పోరుబాట..





మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
ఆదివారం SUNDAY 1.2.2026 | నిజామాబాద్ | NIZAMABAD | EVENING EDITION



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


నిజామాబాద్‌లో మాజీ మంత్రి వేములను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

వేధింపుల సర్కారుపై జనాగ్రహం

ఆందోళనలతో హోరెత్తించిన గులాబీ సైన్యం


బోధన్‌లో షకీల్‌ను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు



కేసీఆర్‌పై కక్షసాధింపులకు వ్యతిరేకంగా నిరసనలు
రేవంత్ సర్కారుపై దుమ్మెత్తి పోసిన శ్రేణులు
స్వరాష్ట్ర సాధకుడిపై కుట్రలను ఎండగట్టిన ప్రజలు
శాంతియుత నిరసనలపై ప్రభుత్వం అణచివేత చర్యలు
విచక్షణ మరిచి రెచ్చిపోయిన పోలీసులు..


ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్‌లో..


పోలీసులు లాగడంతో చిరిగిన వేముల చొక్కా



తెలంగాణ పోరాట యోధుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కుటిల రాజకీయాలపై నిరసనలు మిన్నంటాయి. స్వరాష్ట్ర సాధనతో పాటు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సర్వస్వం ధారపోసిన గులాబీ సారథిని విచారణల పేరుతో రేవంత్ ప్రభుత్వం వేధిస్తుండడాన్ని నిరసిస్తూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తాయి. పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు, యువత స్వచ్ఛందంగా రోడ్డెక్కారు. ఊరూరా ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలతో పాటు రేవంత్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. అయితే, శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న వారిపై ప్రభుత్వం కర్కషంగా వ్యవహరించింది. పోలీసులను ఉసిగొల్పి ఎక్కడికక్కడ అణచివేతలు, అరెస్టులకు పాల్పడింది. నిజామాబాద్‌లో జరిగిన తోపులాటలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చొక్కా చిరిగిపోగా, ఆర్మూర్‌లో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. బోధన్‌లో షకీల్‌ను పోలీసులు బలవంతంగా లాక్కెళ్లారు. శాంతియుత ఆందోళనలను అణగదొక్కేందుకు సర్కారు అనుసరించిన దమననీతిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


భిక్కనూరులో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నేతలు


మహమ్మద్‌నగర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో గులాబీ శ్రేణుల నిరసన


ఎల్లారెడ్డిలో..




హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలోకి వెళ్తున్న గులాబీ బాస్ కేసీఆర్


వేల్పూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
ఆదివారం SUNDAY 1.2.2026 | రంగారెడ్డి | RANGAREDDY | EVENING EDITION

- మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసుల జారీపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన జ్వాలలు
- నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రదపటేల్ అరెస్ట్

ఊరూరా నిరసనలు



ఇబ్రహీంపట్నంలో..

భగ్గుమన్న బీఆర్ఎస్

ర్యాలీలు, ప్రభుత్వ, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో వేధించడాన్ని నిరసిస్తూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయటంలో పూర్తిగా విఫలమైందని, దానిని కప్పిపుచ్చుకోవడం కోసం ఎలాంటి సంబంధంలేని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని తప్పపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు అన్ని మండలాలు, గ్రామాల్లో నిరసన ప్రదర్శలు, బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణులకు తోపులాటలు జరిగి ఉద్రిక్తతలకు దారితీసింది. బీఆర్ఎస్ అగ్రనేతలపై ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ విచారణ పేరుతో అనేక రకాలుగా వేధించడాన్ని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నంలో జిల్లాపార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, షాద్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఆమనగల్లులో బీఆర్ఎస్ నేత రజినిసాయిచంద్, చేవెళ్లలో పార్టీ నేతలు కార్తీక్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, కడ్తాల్‌లో బీఆర్ఎస్ నేత ఉప్పల వెంకటేశ్, గిద్దంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సాయిచంద్ సతీమణి రజిని తదితరుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే వికారాబాద్ జిల్లా వికారాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్ ఆధ్వర్యంలో, తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో, పరిగిలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో, బషీరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పంజుగుల శ్రీశైల్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి, రోడ్డుపై బైఠాయించి శాంతియుత నిరసన చేపట్టారు. నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌తోపాటు బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోవైపు హైదరాబాద్ బీఆర్ఎస్ భవన్‌కు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని మన్నెగూడ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి, చన్గోముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



వికారాబాద్‌లో



పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు



షాద్‌నగర్‌లో..



షాద్‌నగర్‌లో..



తలకొండపల్లిలో..



పరిగిలో..



షాద్‌నగర్‌లో..



మహేశ్వరంలో..



తాండూరులో..



కొత్తూరులో..



మహబూబాబాద్‌లో నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి సత్యవతి, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కాంగ్రెస్ పతనం షురూ..

- కేసీఆర్ జీవితమే పోరాటాల పాఠశాల
- సిట్ పేరిట రాజకీయ వేధింపులు : మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- నిరసనలో పాల్గొన్న మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 1: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి పతనం మానుకోట నుంచే ప్రారంభం అవుతుందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ హెచ్చరించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ మానుకోట పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాగాంధీ సెంటర్ నుంచి తహసీల్ ఆఫీస్ వరకు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు పోరాటాలు, కేసులు కొత్తేమీ కాదని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆంధ్ర పాలకులను ఎదిరించేందుకు ఎన్నో కేసులు ఎదుర్కొన్నారని సత్యవతి గుర్తుచేశారు. కేసీఆర్ తన సిద్ధాంతం, రాజనీతి, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నాయకుడని కొనియాడారు. సిట్ పేరిట రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న రేవంత్‌రెడ్డి సర్కార్‌కు త్వరలోనే నూకలు చెల్లనున్నాయని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ

వరంగల్

డైనమిక్ ఎడిషన్-I

వరంగల్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులను నిరసిస్తూ గులాబీ దళం భగ్గుమన్నది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలతో హోరెత్తించింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తలు ఊరూరా ధర్నాలు, రాస్తారోకోలు, చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ దిష్టి బొమ్మలను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే కేసీఆర్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. సీఎం రేవంత్ కక్షసాధింపు చర్యలను ఎండగట్టారు. మున్సిపల్ ఎన్నికల వేళ డైవర్షన్ రాజకీయాలు సిగ్గుచేటని నినదించారు. కేసీఆర్‌ను విచారించడమంటే కొరివితో తల గోక్కున్నట్టేనని.. తెలంగాణ తెచ్చిన మహానేతను అవమానిస్తే తెలంగాణ భగ్గుమంటుందని హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులు ఆందోళన చేస్తున్న శ్రేణులను అరెస్ట్ చేయడంతో పాటు సీఎం దిష్టి బొమ్మలు దహనం చేయకుండా అడ్డుకున్నారు.

ఎంజీఎం జంక్షన్‌లో దిష్టిబొమ్మ దహనం చేయకుండా అడ్డుకుంటున్న పోలీసులు





వినయ్‌భాస్కర్‌ను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

కేసీఆర్‌కు నోటీసుల జారీ కక్షే..

బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, ఫిబ్రవరి 1: పద్నాలుగేండ్ల సుదీర్ఘ పోరాటం.. పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం కక్ష సాధింపు చర్యే అని బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం నుంచి నక్కలగుట్ట, అదాలత్, అంబేద్కర్ సర్కిల్, పబ్లిక్ గార్డెన్, హనుమకొండ చౌరస్తా, ములుగు రోడ్, ఎంజీఎం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీఎంహెచ్ సర్కిల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నా సందర్భంగా పోలీసులు, బీఆర్‌ఎస్ శ్రేణుల మధ్య జరిగిన తోపులాటలో దాస్యం గాయపడ్డారు. అనంతరం వినయ్‌భాస్కర్‌తోపాటు బీఆర్‌ఎస్ శ్రేణులను అరెస్ట్ చేసి మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించిన మహానేతపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్.. ప్రజల్లో కేసీఆర్‌ను పలచన చేసేందుకే కుంచిత మనసుతో నోటీసులు అందించి వేధిస్తున్నదని విమర్శించారు. ఎన్ని కేసులు, నోటీసులు జారీ చేసినా ప్రజల తరఫున కేసీఆర్ సైన్యం పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.



స్టేషన్‌ఘన్‌పూర్‌లో శివాజీ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

భగ్గుమన్న గులాబీ దళం

- బీఆర్‌ఎస్ ఆందోళనలతో దద్దరిల్లిన ఓరుగల్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధర్నాలు.. రాస్తారోకోలు
- సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ దిష్టి బొమ్మల దహనం



భూపాలపల్లిలో రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడి

కాంగ్రెస్‌ను నీడలా వెంబడిస్తాం..

- కేసీఆర్‌కు చెడ్డపేరు తేవాలని సీఎం కుట్ర
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 1: బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పేరుప్రతిష్టలను తగ్గించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ నోటీసులు జారీ చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ గండ్ర ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం బీఆర్‌ఎస్ భూపాలపల్లి జిల్లా కార్యాలయం నుంచి చెల్పూరు వరకు 500 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెన్‌కో ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా జనరంజక పాలన అందించి, తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భూమిక పోషించిన కేసీఆర్ పేరుకు అప్రతిష్ట తేవాలనే కుట్రలో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ పేరుతో నిత్యం టీవీ సీరియల్ వలే కథనాలు ప్రచారం చేస్తున్నారని గండ్ర ఎద్దేవా చేశారు.



వరంగల్ చౌరస్తాలో శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కేసీఆర్‌ను టచ్ చేస్తే.. రణరంగమే

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్‌చౌరస్తా, జనవరి 1: చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ప్రతిష్టను అబాసుపాలు చేయాలని చూస్తే.. రాష్ట్రం రణరంగంగా మారుతుందని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హెచ్చరించారు. వరంగల్ చౌరస్తాలో ఆదివారం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విచారణకు హాజరు కావాలని కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కుట్రలో భాగమన్నారు. కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకొని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై ప్రజల దృష్టిని మరల్చి మున్సిపాలిటీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ నాటకాలు ఆడుతున్నదని విమర్శించారు.



జనగామలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రేవంత్ కొర్రాసుతో తల గోక్కోవడమే..

- కేసీఆర్‌ను విచారణకు పిలవడం సరికాదు : జనగామ ఎమ్మెల్యే పల్లా

జనగామ, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ): 'బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడమంటే.. సీఎం రేవంత్‌రెడ్డి కొర్రాసుతో తల గోక్కున్నట్టు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన బాపును అవమానించి, ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే తెలంగాణ ప్రజలు భగ్గుమంటారు. ఆ మంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాడి మసైపోతుంది' అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా బీఆర్‌ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి క్యామ మల్లేశ్‌తో కలిసి నల్లజెండాలు, బ్యాడ్జీలు, గులాబీ జెండాలు పట్టుకొని వందలాది మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులతో కలిసి జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు హైవేలను దగ్బంధించి నలువైపులా బైఠాయించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు.





మహబూబాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

రేవంత్.. చంద్రబాబు తొత్తు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 1: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తొత్తుగా, బీజేపీ డైరెక్షన్‌లో పని చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి నష్టం కలిగిస్తూ తెలంగాణ ప్రజల నోరు మూయించేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.



హసన్‌పర్తి : మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

చేతకాని దద్దమ్మ.. కాంగ్రెస్

- కేసీఆర్‌కు సిట్ నోటీసులు హేయం : మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

హసన్‌పర్తి, ఫిబ్రవరి 1: గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. సిట్ నోటీసులు ఇచ్చి బయపెట్టడం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న పిరికిపంద చర్య అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ విమర్శించారు. హసన్‌పర్తి మండలం ఎర్రగుట్టగుట్టలో జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహిచారు. ఈ సందర్భంగా అరూరి హాజరై మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను తుంగలో తొక్కి, పరిపాలనను గాలికొదిలేశాడని ఎద్దేవా చేశారు.



మల్హర్‌లో దహనం చేస్తున్న దిష్టి బొమ్మను తీసుకెళ్తున్న పోలీసు



కన్నాయిగూడెంలో రోడ్డుపై బైఠాయించిన గులాబీ శ్రేణులు



జనగామలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ
ఖమ్మం
డైనమిక్ ఎడిషన్- 2
ఖమ్మం, ఆదివారం 1 ఫిబ్రవరి 2026



కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కూసుమంచిలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

కేసీఆర్‌కు సిట్ నోటీసులపై
కదం తొక్కిన బీఆర్‌ఎస్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ శ్రేణుల భారీ మోటార్ సైకిళ్ల ర్యాలీలు

ఖమ్మంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనానికి బీఆర్‌ఎస్ శ్రేణుల యత్నం

అడ్డుకున్న పోలీసులు.. తోపులాటలో స్వల్ప ఉద్రిక్తత..

కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజం



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆగ్రహించిన గులాబీ శ్రేణులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కదం తొక్కాయి. ఫోన్ ట్యాపింగ్ పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు జారీ చేసిన నోటీసుల తీరును ఎండగడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ఆదివారం వందలాది మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించాయి. 'జై తెలంగాణ.. జై కేసీఆర్..' నినాదాలతోపాటు 'సీఎం రేవంత్ డౌన్ డౌన్' అంటూ నగర వీధులను హోరెత్తించాయి. ఖమ్మంలో బీఆర్‌ఎస్ బైక్ ర్యాలీ వైరా రోడ్, జడ్పీ సెంటర్ మీదుగా ఇల్లెందు క్రాస్ రోడ్‌కు చేరుకున్న వెంటనే మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకు దిగారు. అదేక్రమంలో పలువురు కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి సిద్ధమయ్యారు. ఈ హఠాత్పరిణామంతో ఖంగుతిన్న పోలీసులు అడ్డుకోబోయారు. ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఉన్నందున స్థానిక పోలీసులతోపాటు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని బీఆర్‌ఎస్ శ్రేణులకు అడ్డుతగిలారు. ఈ క్రమంలో ఇరువర్గాలకు తీవ్ర వాగ్వాదం, తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.

–నమస్తే నెట్‌వర్క్, ఫిబ్రవరి 1




మణుగూరు పోలీసు స్టేషన్‌లో పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా,నేతలు



బోనకల్లులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న గులాబీ శ్రేణులు, చిత్రంలో లింగాల కమల్‌రాజు



సత్తుపల్లిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల



పెనుబల్లి మండలం వీఎం బంజరలో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



కారేపల్లిలో చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయలు



ఇల్లెందులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



కల్లూరు మండలం చెన్నూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు











తల్లాడలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



ఖమ్మం రూరల్లో బీఆర్‌ఎస్ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు



మణుగూరు టౌన్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు





ఖమ్మం రూరల్ మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు





తిరుమలాయపాలెంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గులాబీ శ్రేణులు



పినపాకలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తూ నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అడ్డుకుంటున్న పోలీసులు



జన్నారంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా లాక్కెళ్తున్న పోలీసులు







నిర్మల్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ తీస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



నిర్మల్ జిల్లా ముధోల్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు రమాదేవి

కోటపల్లి మండలం పారుపల్లి గ్రామం సమీపంలోని జాతీయ రహదారి 63 పై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్ కుట్రలపై ఆగ్రహజ్వాల



సిర్పూర్ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జెండాలతో బైక్ ర్యాలీ తీస్తున్న శ్రేణులు

ఊరూవాడా కదంతొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు

సిట్, ప్రభుత్వ, రేవంత్ దిష్టిబొమ్మలు దహనం

కాంగ్రెస్ సర్కారు కుట్రలపై తెలంగాణ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను సిట్ విచారించడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జనం నిరసనలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా భారీగా ఆందోళనలు చేపట్టారు. నల్ల జెండాలు చేతబూని ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. సిట్, ప్రభుత్వ, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. శాంతియుత నిరసనలు చేపట్టినా పోలీసులు అడ్డుకోవడం, అరెస్టు చేసేందుకు యత్నించడంతో తీవ్రస్థాయిలో ఆక్షేపిస్తూ కాంగ్రెస్ సర్కారు డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఉట్నూర్‌లో బైక్ ర్యాలీ చేపట్టారు. నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో బేల్‌తరోడా వెళ్లే ప్రధాన రహదారిపై.. కుభీర్ మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోవలక్ష్మి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. నల్ల జెండాలతో రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకంపై నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో ఆందోళనలు చేపట్టి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. ఇక మంచిర్యాల జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ తీశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసం నుంచి బైక్ ర్యాలీ సాగింది. అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు.

- మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/కుమ్రం భీం ఆసిఫాబాద్/ నిర్మల్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ)



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, నాయకులు



దండేపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మందమర్రిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



మంచిర్యాలలో జెండాతో యువత ర్యాలీ



చెన్నూర్ రూరల్ : సుద్దాలలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిర్పూర్(యు)లో నాయకుల ఆందోళన



నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని నిర్మల్ - భైంసా 61వ జాతీయ రహదారిపై..



ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో..



నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో..



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలో..



ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అడ్డుకుంటున్న పోలీసులు



జన్నారంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా లాక్కెళ్తున్న పోలీసులు



నిర్మల్ జిల్లా ముథోల్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు రమాదేవి





నిర్మల్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ తీస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



కోటపల్లి మండలం పారుపల్లి గ్రామం సమీపంలోని జాతీయ రహదారి 63 పై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జెండాలతో బైక్ ర్యాలీ తీస్తున్న శ్రేణులు

కాంగ్రెస్ కుట్రలపై ఆగ్రహజ్వాల



సిర్పూర్ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊరూవాడా కదంతొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు

సిట్, ప్రభుత్వ, రేవంత్ దిష్టిబొమ్మలు దహనం




ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, నాయకులు

కాంగ్రెస్ సర్కారు కుట్రలపై తెలంగాణ ప్రజానీకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను సిట్ విచారించడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జనం నిరసనలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా భారీగా ఆందోళనలు చేపట్టారు. నల్ల జెండాలు చేతబూని ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. సిట్, ప్రభుత్వ, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. శాంతియుత నిరసనలు చేపట్టినా పోలీసులు అడ్డుకోవడం, అరెస్టు చేసేందుకు యత్నించడంతో తీవ్రస్థాయిలో ఆక్షేపిస్తూ కాంగ్రెస్ సర్కారు డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఉట్నూర్‌లో బైక్ ర్యాలీ చేపట్టారు. నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో బేల్‌తరోడా వెళ్లే ప్రధాన రహదారిపై.. కుభీర్ మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోవలక్ష్మి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. నల్ల జెండాలతో రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకంపై నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో ఆందోళనలు చేపట్టి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. ఇక మంచిర్యాల జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ తీశారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసం నుంచి బైక్ ర్యాలీ సాగింది. అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు.

- మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/కుమ్రం భీం ఆసిఫాబాద్/ నిర్మల్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ)



దండేపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మందమర్రిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నూర్ రూరల్ : సుద్దాలలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





మంచిర్యాలలో జెండాతో యువత ర్యాలీ



సిర్పూర్(యు)లో నాయకుల ఆందోళన



నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని నిర్మల్ - భైంసా 61వ జాతీయ రహదారిపై..



ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో..



నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో..



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలో..

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
ఆదివారం
SUNDAY 1.2.2026 | నల్లగొండ | NALGONDA | EVENING EDITION



ఆత్మకూరు(ఎం)లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను చెప్పుతో కొడుతున్న బీఆర్ఎస్ కార్యకర్త



అంగడిపేట ఎక్స్ రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



నల్లగొండలో పోలీసుల తోపులాటలో సొమ్మసిల్లి పడిపోయిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని లాక్కెళ్తున్న పోలీసులు

జై కేసీఆర్.. జైజై కేసీఆర్



గులాబీ గర్జన

ఎర్రవల్లి నుంచి భారీ కాన్వాయ్‌తో నందినగర్‌కు బయలుదేరిన కేసీఆర్

ఎర్రవల్లి నివాసం, గౌరారం వద్ద కేసీఆర్‌కు దిష్టితీసిన గ్రామస్తులు

రాజీవ్ రహదారి వెంట కేసీఆర్‌కు అడుగడుగునా జననీరాజనం

ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలిన గులాబీ బాస్

జై కేసీఆర్..జై తెలంగాణ అంటూ నినాదాలు

మద్దతు తెలిపిన సబ్బండ వర్గాలు

సిట్ విచారణకు హాజరయ్యేందుకు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయక్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు భారీ కాన్వాయ్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి బయలుదేరారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయక్షేత్రానికి తరలివచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జై కేసీఆర్.. జై..తెలంగాణ నినాదాలు మిన్నంటాయి. పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ కేసీఆర్ చేతికి దట్టీ కట్టారు. దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్తులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీపూలు చల్లి స్వాగతం పలికారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ కేసీఆర్ కాన్వాయ్ ముందుకు కదిలింది. కాన్వాయ్ వెంట బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పాములపర్తి, గౌరారం, ములుగు, వంటిమామిడి మీదుగా కేసీఆర్ కాన్వాయ్ రాజీవ్ రహదారి వెంట బయలుదేరగా, గ్రామగ్రామానా జనం పూల వర్షం కురిపించారు. రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున సబ్బండ వర్గాల ప్రజలు వేచి ఉండి కేసీఆర్‌కు మద్దతు తెలియజేశారు. గౌరారం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీ పూలుచల్లి స్వాగ తం పలికారు. కేసీఆర్ కాన్వాయ్ వెళ్లిన తర్వాత గౌరారం, ములుగు, వంటిమామిడి వద్ద రాజీవ్ రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



దేవరకొండలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్, నాయకులు



నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ



కోదాడలో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కార్యకర్తలు



భువనగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను లాక్కెళ్తున్న పోలీసులు



తిరుమలగిరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



మిర్యాలగూడలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చౌటుప్పల్ హైవేపై నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



బీఆర్ఎస్ నాయకులను ఈడ్చుకెళ్తున్న పోలీసులు



గరిడేపల్లిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు



మిర్యాలగూడలో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



సూర్యాపేటలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
EVENING EDITION
మహబూబ్‌నగర్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | MAHABUBNAGAR


ఎర్రవల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

విచారణలతో ఒరిగేదేమి లేదు : విజయుడు

అలంపూర్, ఫిబ్రవరి 1: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడం రాష్ట్రానికే అవమానకరమని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీలు నిర్వహించి సీఎం రేవంత్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి యుతంగా నిరసనలు తెలిపే బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ముందుగానే అరెస్టులు చేయడం దారుణమన్నారు. అధికార పార్టీకి అధికారులు తలొగ్గారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, విచారణల పేరుతో పెద్దాయనను వేధించడం సరికాదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినా ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. అభివృద్ధిపై దృష్టి పెట్టలేక కక్ష సాధింపు చర్యలకు రేవంత్ పాల్పతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే అధికార పార్టీ నేతలపై ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. మచ్చలేని మహానుభావుడుగా.. తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నేత కేసీఆర్ అన్నారు. నిరాధార ఆరోపణలను అధికార బలంతో నిరూపించడానికి ప్రయత్నించడం ఎంత వరకు కరెక్టు అన్నారు. మృత్యువు నోట్లో తల పెట్టి రాష్టాన్ని సాధించిన మహా నేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. ఎన్నికల వేళ కావాలనే చేస్తున్నారని మండిపడ్డారు.


పాలమూరులో నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 1 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం అవుతుంది మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. కేసులకు జైళ్లకు భయపడే వ్యక్తి కాదని ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రం సాధించిన ధీశాలి అంటు కొనియాడారు. అని ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన నాయకుడు కేసీఆర్‌ను ఫోన్ ట్యాంపిగ్ కేసుకు సంబంధంలేదు. హైకోర్టు నిబంధనల ప్రకారం ఎక్కడ ఉంటే అక్కడ విచారణ చేపట్టాలి.. పోలీసులు నిబంధనలను పక్కన పెట్టి గోడకు నోటీసులు అంటించారన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించిన కేసీఆర్‌ను వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేయొద్దని నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. తెలంగాణ సాధనలో కేసులు,



జైళ్లకు భయపడలేదు కొట్లాడి పోరాటం చేసి రాష్ట్రాని సాధించామన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, మేయర్ బీఆర్ఎస్‌కు ఇస్తే మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో పుర ఎన్నికల పరిశీలకులు లీ మాస్కతి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతీయజ్, గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రెహమాన్, గణేశ్, నవకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

రేవంత్ సర్కార్‌కు గుణపాఠమే..

- కాంగ్రెస్‌ను ప్రజలు భరించే స్థితిలో లేరు
- రెండేళ్లుగా సిట్ పేరుతో దుష్ప్రచారం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ) : రేవంత్ రెడ్డి సర్కార్‌కు రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కేసీఆర్‌పై సిట్ విచారణకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్‌లో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై నిందారోపణలకు దిగిందని ధ్వజమెత్తారు. చేయాల్సిన పనులను పక్కకు పెట్టి రెండేండ్లుగా సిట్ విచారణ పేరుతో సాగదీతలు చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్‌లోని ముఖ్యమైన నేతలను టార్గెట్ చేసి.. రాజకీయంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. కనీస లీగల్ సెన్స్ లేకుండా ఉన్నటు వంటి అంశాన్ని తీసుకుని సిట్ పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. కేవలం ప్రజల దృష్టి మళ్లించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ కుయుక్తులు పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ పాలనను ప్రజలు భరించలేని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.


వనపర్తి నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, స్వామిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

ఆగ్రహ జ్వాల

- సిట్ విచారణపై భగ్గుమన్న బీఆర్ఎస్
- ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీ శ్రేణుల నిరసన
- ర్యాలీలు, ధర్నాలతో దద్దరిల్లిన పట్టణాలు
- సీఎం రేవంత్, ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ ఆందోళనలు హోరెత్తాయి. కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ భగ్గుమన్నది. ఆది వారం వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాలతోపాటు పట్టణ, మండల, గ్రామాల్లో నిరసనలు మిన్నంటాయి. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. టైరోడ్డు వద్ద ఆందోళనలో పోలీసులు అత్యుత్సాహంతో దిష్టిబొమ్మను ఎత్తుకెళ్లారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం పట్టుబట్టడంతో తిరిగి ఇవ్వగా.. దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆరెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

- టైరోడ్డు వద్ద రేవంత్ దిష్టిబొమ్మను ఎత్తుకెళ్లిన పోలీసులు
- దిష్టిబొమ్మ ఇవ్వాలని రోడ్డుపై పడుకొని చిట్టెం నిరసన


కృష్ణ మండలం టైరోడ్డు వద్ద రోడ్డుపై పండుకొని నిరసన తెలియజేస్తున్న చిట్టెం





కేసీఆర్ జోలికొస్తే రాష్ట్రం అగ్నిగుండమే

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, ఫిబ్రవరి 1 : ప్రగతి ప్రదాత కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం కృష్ణ మండలం టైరోడ్డు వద్ద అంతర్రాష్ట్ర హైవేపై బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన నిరసనలో పాల్గొన్నారు. అయితే ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసేందుకు యత్నించంగా.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి దిష్టి బొమ్మను ఎత్తుకెళ్లారు. దీంతో తిరిగి తెచ్చి ఇవ్వాలని చిట్టెం పట్టుబట్టి రోడ్డుపై అడ్డంగా పండుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు ఎలాంటి సంబంధాలు లేవని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, తొండల్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ఒకచోట నివాసం ఉంటే, ఒకచోట నోటీసులు అంటించి విచారణకు పిలవడం ఏమిటని ప్రశ్నించారు. దొంగతనంగా ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ మాదిరిగానే, మక్తల్ సీఐ సైతం బీఆర్ఎస్ చేస్తున్న నిరసన కార్యక్రమానికి, తన సిబ్బందితో దొంగతనంగా దిష్టిబొమ్మను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఎవరికీ ఇబ్బంది కలుగకుండా, ప్రశాంత వాతావరణంలో నిరసన తెలియజేస్తున్న వారిని అడ్డుకోవడంతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లాగా.. సీఐ పనులు చేయడం ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతిపెట్టాలని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. దిష్టిబొమ్మ దహనం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకూర్చోవడంతో చేసేది లేక పోలీసులు తప్పుకొన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.


గద్వాల నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయగౌడ్, హనుమంతు నాయుడు, కేశవ్, నాయకులు


మద్దూరులో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం


గట్టు మండల కేంద్రంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనంలో నేతలు


జడ్చర్లలో దిష్టిబొమ్మను ఎత్తుకెళ్తున్న పోలీసులు


కృష్ణ టైరోడ్డు వద్ద దిష్టిబొమ్మ దహనంలో చిట్టెం


కొల్లాపూర్‌లో నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం, నేతలు


జడ్చర్లలో బైక్ ర్యాలీలో లక్ష్మారెడ్డి


కొత్తకోట నిరసనలో మాట్లాడుతున్న ఆల


నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ర్యాలీ..


వనపర్తిలో నిలిచిపోయిన వాహనాలు



చొప్పదండిలో రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లిలో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు





గంభీరావుపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన నినదిస్తున్న నాయకులు



వెల్గటూర్‌లో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



ముత్తారం: రేవంత్ దిష్టిబొమ్మను లాక్కుంటున్న పోలీసులు

కాంగ్రెస్ కక్షపై ఎగిసిన ఆగ్రహజ్వాల

ఊరూరా గులాబీ సేన గర్జన

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో కదం
- ఉద్యమనేత కేసీఆర్‌కు సంఘీభావం
- సిట్ చట్టవిరుద్ధ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులతో కలిసి భారీ నిరసనలు
- జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో బైక్‌ర్యాలీలు
- రేవంత్ కుట్రలపై ప్లకార్డుల ప్రదర్శన

కాంగ్రెస్ కుట్రలపై ఆగ్రహం పెల్లుబికింది. ఊరూరా ఉవ్వెత్తున ఎగిసిపడింది. తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసును ముడిపెట్టి చట్టవిరుద్ధంగా సిట్ విచారణ చేస్తుండడంపై గులాబీ సేన గర్జించింది. అధినేతకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నిరసనలు చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో కేసీఆర్‌కు సంఘీభావంగా ఊరూరా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేస్తూ నిరసలతో హోరెత్తించారు.

- కరీంనగర్,ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ)

♦ కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు పాల్గొన్నారు. శ్రేణులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి, రాస్తారోకో చేపట్టారు. మానకొండూర్ మండల కేంద్రంలోని పలెమీది చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, మండలాధ్యక్షుడు శేఖర్‌గౌడ్ ధర్నా చేశారు. చొప్పదండి మండలం కొలిమికుంటలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, నాయకులు కలిసి 500 బైకులతో ర్యాలీ తీశారు.

♦ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని చౌరస్తాలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు భారీ ధర్నా చేశారు. రేవంత్ కుట్రలకు నిరసనగా నల్ల జెండాలు చేతబూని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్‌రోడ్డు నుంచి సెంటినరీకాలనీ, కల్వచర్ల దాకా నాయకులు బైక్ ర్యాలీ తీశారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి, బైక్ ర్యాలీ తీశారు. ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో ధర్నా చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు, నాయకులు





జగిత్యాలలో శ్రేణులతో కలిసి ర్యాలీగా వస్తున్న మాజీ ఎమ్మెల్సీ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్



మానకొండూర్‌లో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసి నినదిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్



జగిత్యాలలో నినదిస్తున్న నాయకులు

➲ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జడ్పీ మాజీ చైర్‌పర్సన్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి తుల ఉమ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చక్రపాణితో కలిసి నల్ల జెండాలు చేతబట్టి ధర్నా చేశారు. వేములవాడలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని, నల్ల జెండాలు చేతబూని 500 బైకులతో ర్యాలీ తీశారు.

➲ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వొద్దినేని హరి చరణ్‌రావు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు దావ సురేశ్ నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ తీశారు. అలాగే పాదయాత్రను చేపట్టారు. కోరుట్ల పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బైక్ ర్యాలీ తీశారు. కేసీఆర్‌పై ప్రభుత్వం అనుసరిస్తున్న నిరకుంశ దోరణిని ఎండగడుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. మెట్‌పల్లి పట్టణంలో జగిత్యాల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీసి ధర్నా చేశారు.



హుజూరాబాద్‌లో ర్యాలీగా వస్తున్న పార్టీ శ్రేణులు

గోదావరిఖనిలో నల్లాజెండాలతో నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, శ్రేణులు





సిరిసిల్లలో నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, నాయకులు



కోరుట్లలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినదిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, నాయకులు



ధర్మారం మండలం కటికనపల్లిలో రేవంత్ దిష్టిబొమ్మతో నాయకులు, గ్రామస్తులు



మెట్‌పల్లిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావును అదుపులోకి తీసుకుంటున్న





రామగిరి: రేవంత్ దిష్టిబొమ్మను లాక్కుంటున్న పోలీసులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA


ఆదివారం SUNDAY 1.2.2026 | హైదరాబాద్ | HYDERABAD | AFTERNOON EDITION



జై కేసీఆర్..జైజై కేసీఆర్



జన నేతకు జేజేలు



బీఆర్ఎస్ అధినేతకు దట్టికట్టి..

గులాబీ గర్జన

ఎర్రవల్లి నుంచి భారీ కాన్వాయ్‌తో నందినగర్‌కు బయలుదేరిన కేసీఆర్



- ఎర్రవల్లి నివాసం, గౌరారం వద్ద కేసీఆర్‌కు దిష్టితీసిన గ్రామస్తులు
- రాజీవ్ రహదారి వెంట కేసీఆర్‌కు అడుగడుగునా జననీరాజనం
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలిన గులాబీబాస్
- జై కేసీఆర్..జై తెలంగాణ అంటూ నినాదాలు
- మద్దతు తెలిపిన సబ్బండవర్గాలు

సిద్దిపేట, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సిట్ విచారణకు హాజరు అయ్యేందుకు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు భారీ కాన్వాయ్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి బయలుదేరారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయక్షేత్రానికి తరలివచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జై కేసీఆర్.. తెలంగాణ నినాదాలు మిన్నంటాయి. పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ కేసీఆర్ చేతికి దట్టీ కట్టారు. దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్తులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీపూలు చల్లి స్వాగతం పలికారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ కేసీఆర్ కాన్వాయ్ ముందుకు కదిలింది. కేసీఆర్ కాన్వాయ్ వెంట బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పాములపర్తి, గౌరారం, ములుగు, వంటిమామిడి మీదుగా కేసీఆర్ కాన్వాయ్ రాజీవ్ రహదారి వెంట బయలుదేరగా, గ్రామగ్రామానా ప్రజలు పూల వర్షం కురిపించారు. రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున సబ్బండ వర్గాల ప్రజలు వేచి ఉండి కేసీఆర్‌కు మద్దతు తెలియజేశారు. గౌరారం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీ పూలుచల్లి స్వాగతం పలికారు. కేసీఆర్ కాన్వాయ్ వెళ్లిన తర్వాత గౌరారం, ములుగు, వంటిమామిడి వద్ద రాజీవ్ రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



అడుగడుగునా నీరాజనం



అదిగో కేసీఆర్ సార్ వస్తుండ్రు..



జనం గుండెల నిండా..



మీ వెంటే మేమున్నాం..



ఆగ్రహ జ్వాలలు



ఉప్పొంగిన అభిమానం..



నియంతృత్వంపై బిగిసిన పిడికిళ్లు